గత ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసుకు
కోర్టుకు హాజరైన ఎమ్మెల్యే నాని

8లో

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

మంగళవారం 5, నవంబరు 2024 | 8 పేజీలు

ఎన్నికల హామీలను కూటమి ప్రభుత్వం నెరవేర్చాలి

రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎ.రామానాయుడు డిమాండ్

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: సార్వత్రిక ఎన్నికలలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సిపిఐ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ రామానాయుడు డిమాండ్ చేశారు. మండలంలోని వి.ఎస్.పురం సచివాలయంలోని పంచాయతీ కార్యదర్శికి సోమవారం ఎన్నికల హామీలు నెరవేర్చాలని వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రామానాయుడు మాట్లాడుతూ మండలంలో ఉన్న రైతుల సమస్యలు పరిష్కరించాలన్నారు. 2024 ఎన్నికల సందర్భంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి రైతుకు 20 వేలు పెట్టుబడి సాయం క్రింద అందిస్తామని ప్రకటించారు. గత ప్రభుత్వ విధానాల వల్ల మన రాష్ట్రంలో ప్రతి రైతు కుటుంబం పై సుమారు రెండు లక్షల 45వేల రూపాయలు రుణం భారం ఉందన్నారు.ప్రస్తుత ఖరీఫ్ సీజన్ లో రాయలసీమ జిల్లాల్లో కరువు పరిస్థితి నెలకొన్నది. మరోపక్క కోస్తా తీరా ప్రాంత జిల్లాలో భారీ వర్షాలు, వరదలు ముంచెత్తాయి. దీంతో అతివృష్టి అనావృష్టితో రైతుల తీవ్రంగా నష్టపోయారు. ఖరీఫ్ సీజన్లో సుమారు రెండు లక్షల ఎకరాల్లో రైతాంగం పంటలు వేయలేకపోయారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ముగిసింది. రబీ సీజన్ ప్రారంభమై రైతులు పెట్టుబడి కోసం ఎదురుచూస్తున్న దశలో ప్రభుత్వం ప్రకటించిన రైతుకు 20 వేల రూపాయల పెట్టుబడి సాయం ఇచ్చి ఆదుకోవాలని వారు అన్నారు. రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం గత ఐదు సంవత్సరాలుగా అటకెక్కిందని విమర్శించారు. ఈ దశలో పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు మంజూరు కొరకు మీరు చేస్తున్న కృషి అభినందనీయం అలాగే వెనకబడిన ప్రాంతాలైన ఉత్తరాంధ్ర రాయలసీమ జిల్లాలతో పాటు రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికి అవసరమైన నిధులు రాబోయే బడ్జెట్లో కేటాయించి సాగునీటి రంగ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. రాష్ట్రంలో సుమారు 40 వేలకు పైగా ఉన్న చెరువుల్లో ఉత్తరాంధ్ర జిల్లాలో అత్యధికంగా 21 వేలకు పైగా ఉన్నాయి అనేక సంవత్సరాలుగా చెరువులు ఆక్రమణలకు గురై కనీసం మరమ్మతులకు నోచుకోలేదన్నారు. సుమారు 32 మంది విద్యార్థుల ప్రాణ త్యాగాలు ప్రజాప్రతినిధుల రాజీనామాలతో సాధించుకున్న విశాఖ ఉక్కు స్టీల్ ఫ్యాక్టరీని ప్రైవేటుపరం కాకుండా నిలువరింప చేసేందుకు కేంద్ర పై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశా ఉమ్మడి రాష్ట్రంలో జీవంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉన్న

2లో

రైతులకు పెట్టుబడి సాయం అందించాలి

- కరవు మండలాల ప్రకటనలో వివక్ష తగదు
- విజయ డెయిరి, చక్కెర ఫ్యాక్టరీలను పునః ప్రారంభించాలి
- ఎపిరైతు సంఘం, ఎఐటియుసి డిమాండ్

విశాలాంధ్ర-చిత్తూరు: ఎన్నికల సందర్భగా రాష్ట్ర ముఖ్యమంత్రి రైతాంగానికి పెట్టుబడి సాయ 20,000 అందజేస్తామని ఇచ్చిన హామీ నేటికి అమలు చేయక పోవడం దుర్మార్గమని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్య క్ష,కార్యదర్శులు, జనార్దన్, కె. మునిరత్నం నాయుడు, ఏఐటీయూసీ నేత నాగరాజు పేర్కొన్నారు. రైతు సంఘాల సమన్వయ కమిటీ పిలుపు మేరకు సోమవారం అరగొండ సచివాలయం వద్ద ఏపీ రైతు సంఘం అద్వర్యం కార్యనిర్వహణా ధికారి మురుగేశ్ కు వినతి పత్రం అందేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు మేరకే రైతాంగం ఓట్లు వేసి చంద్రన్నను గెలిపించారని నేడు మరిచి పోవాలను కుంటే తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. పెట్టుబడి సాయం 13,500 నుండి 20వేలకు పెంచి రైతన్నని ఆదుకుంటా మని చెప్పిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లాలో కరువు మండలాల ప్రకటనలో వివక్ష తగదని తీవ్ర వర్షాబావ పరిస్థితులలో పడమటి మండలాలు మొత్తం కరువు మండలాలుగా ప్రకటించాలని పాడి రైతులను ఆదుకునేం దుకు వెంటనే విజయ డే యిరీ, సహకార చక్కెర కర్మాగారాన్ని పునః ప్రారంభించాలని, ఎన్నికల హామీ మేరకు మామిడి బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా కరువు నుండి శాశ్వత

2లో

సత్యవేడులో యధేచ్ఛగా కలప అక్రమ తరలింపు

చోద్యం చూస్తున్న అటవీ శాఖ అధికారులు

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు మండలంలో యదేచ్ఛగా కలప అక్రమంగా తరలిపోతోంది.పర్యావరణ సమతుల్యతను కాపాడాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏడాది వన మహోత్సవాల పేరుతో అటవీ శాఖ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున చెట్లు నాటే కార్యక్రమాన్ని కొనసాగిస్తుంది. అయితే ఇందుకు భిన్నంగా మండలంలో చెట్లు నరికివేత విచ్చలవిడిగా కొనసాగుతున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పైగా ఇటువంటి అనుమతులు లేకుండా కొందరు స్మగ్లర్లు కలపను అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకోవడం రివాజ్గా మారుతుంది. సత్యవేడు పట్టణంలో ప్రతిరోజు కలపను ట్రాక్టర్ల ద్వారా అక్రమంగా తరలిపోతున్న సంబంధిత అటవీ శాఖ అధికారులు దీనిపై నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం విమర్శలకు దారితీస్తోంది. సాధారణంగా నిబంధన మేరకు సొంత పట్టా భూముల్లో సాగు చేసిన చెట్లను నరికి తరలించాలన్న సంబంధిత తహసిల్దార్ సిఫార్సు మేరకు అటవీశాఖ అధికారులు అనుమతులు ఇవ్వాల్సి ఉంటుంది. అయితే ఇక్కడ ఎలాంటి అనుమతులు లేకనే కొందరు కలప వ్యాపారులు ఇష్ట రాజ్యాంగ అన్ని రకాల కలపను ట్రాక్టర్ల ద్వారా సరిహద్దు తమిళనాడులోని పలు కంపెనీలకు సమాచారం.పైగా సత్యవేడు పట్టణం నడిబొడ్డులో కలప అక్రమంగా తరలిస్తున్న సంబంధిత అటవీ శాఖ గార్డు, ఎఫ్ఎస్ఓలు చోద్యం చూడడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీంతోపాటు అటవీ శాఖ సిబ్బందికి కొందరు స్మగ్లర్సు నెలసరి మామూళ్లు ఇవ్వడం వల్లే కలప అక్రమంగా తరలుతున్న పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అటవీ రేంజర్ దీనిపై దృష్టి సారించి అక్రమంగా కలప తరలిపోకుండా తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయం సర్వత్ర వ్యక్తం అవుతున్నాయి.

కూటమి ప్రభుత్వం నెరవేర్చాలి

(మొదటి పేజీ తరువాయి) సమయంలో కొన్ని జిల్లాలలో షెడ్ల పేరుతో పరిశ్రమలు, ఫ్యాక్టరీల కోసం రైతుల నుండి సేకరించిన భూములు వినియోగించినందున ఆ భూములను తిరిగి రైతాంగానికి అప్పగించాలాన్నారు, ప్రస్తుత రబి సీజన్లో రైతులకు మద్దతు ప్రకటిస్తూ రైతాంగం సాగు చేస్తున్న పంటలన్నిటికీ రాష్ట్ర ప్రభుత్వం పంటల భీమా సొమ్ము ప్రభుత్వమే భరించి రైతాంగని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని వారి డిమాండ్ చేశారు. రైతులకు మద్దతు తెలుపుతూ వైఎస్సార్ సీపీ మణి నాయుడు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బి.ఎన్ కండ్రిగ సిపిఐ మండల కార్యదర్శి కత్తి ధర్మయ్య ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కత్తి రవి ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ కుమార్, కృష్ణయ్య, భాస్కర్ వెంకట కృష్ణయ్య, చొక్కలింగం, మనీ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు పెట్టుబడి సాయం అందించాలి

(మొదటి పేజీ తరువాయి) విముక్తి కోసం 40 ఏళ్ల క్రితం ప్రారంభించి, నేటికీ పూర్తికాని హంద్రీ-నీవా ప్రాజెక్టుకు బడ్జెట్లో 2000 కోట్లు కేటాయించాలని, విశాఖ ఉక్కు ను ప్రైవేటు చేయరాదని, కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో రైతు నాయకులు బాలచందర్, అశోక్, రామచంద్ర, రాజేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

పౌర హక్కుల దినాన్ని జరపాలి

ఎమ్మార్పీఎస్ డిమాండ్

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్: నగిరి నియోజకవర్గంలో ఎం ఆర్ పి ఎస్ తిరుపతి జిల్లా కార్యదర్శి మునివేలు నియోజకవర్గం ఇంచార్జ్ వావిళ్ళ శివయ్య ఆధ్వర్యంలో జస్టిస్ పున్నయ్య కమిషన్ల సిఫార్సు మేరకు ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ ఏర్పాటు మరియు పౌర హక్కుల దినము క్రమం తప్పకుండా దళిత గ్రామాలలో అన్ని డిపార్ట్మెంట్ అధికారులతో జరిపి గ్రామాల్లో నెలకొన్నటువంటి అస్పృశ్యత అంటరానితనాన్ని పోగొట్టే విధంగా ఈ సమావేశాన్ని మండల తహసిల్దార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయాలని రెండు మండలాలు పుత్తూరు మండలం మరియు వడ మాల పేట మండలం తహసిల్దార్లు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో..పుత్తూరు మండలం అధ్యక్షుడు నీరుపాకు వినోద్ కుమార్, వడమాలపేట మండలం అధ్యక్షుడు వావిళ్ళ అజిత్, ఉపాధ్యక్షుడు దాము, గోవిందరాజులు, మణి, తదితరులు పాల్గొన్నారు.

సత్సంగ్ ఫౌండేషన్, స్వాస్థ్య హాస్పిటల్ నందు వైద్య శిబిరాలు

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె పట్టణం నక్కలదిన్నె సమీపంలోని సత్సంగ్ ఫౌండేషన్, స్వాస్థ్య హాస్పిటల్ నందు మంగళవారం ఆయుర్వేదిక్ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు మార్కెటింగ్ హెడ్ పవన్ తెలిపారు. చౌడేపల్లి కి చెందిన సాక్రేడ్ గ్రోవ్, స్వాస్థ్య హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆధార్ కార్డు తీసుకొచ్చి ఉచిత వైద్య చికిత్సలు పొందాలని కోరారు. అదేవిధంగా బుధవారం వైదేహి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సస్ అండ్ రీసర్చ్ సెంటర్, స్వాస్థ్య హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఎవరికైనా గుండె సంబందిత సమస్యలు ఉన్నట్లయితే శిబిరానికి వచ్చేసి ఉచిత వైద్య సేవలు పొందాలని తెలియజేశారు.

గ్రామాలలో సమస్యలు గుర్తించి వాటిని పరిష్కరించాలి

- ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: మండల పరిధిలోని గ్రామాలలో వివిధ పంచాయతీలలో ఉన్న సమస్యలు గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేయాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి ఆదేశించారు. శ్రీకాళహస్తి మండల సర్వసభ్య సమావేశం శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ మండల స్థాయిలో వివిధ పంచాయతీలలో ఉన్న సమస్యలు వాటి పరిష్కారాలు గురించి సంబంధిత శాఖల అధికారులు వివరించారు. పంచాయతీల్లో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. గ్రామాలలో సిసి రోడ్లు, డ్రైన్లు, స్ట్రీట్ లైట్స్, పారిశుధ్యం తదితర సమస్యలు త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ఎక్కడ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే ప్రభుత్వం నుంచి అందించాల్సిన సహకారం అందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉంటేనే రోగాలు దరిచేరవని తెలిపారు. గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, రోడ్ల నిర్మాణంతోపాటు సైడు కాలువల నిర్మాణం, వీధి లైట్ల మరమ్మతులు, కొత్త వాటి ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వాలంటీర్లుకు ఇచ్చిన హామీ అమలు చేయాలి

- **వాలంటీర్ల హామీలపై 6న మంత్రి వర్గ సమావేశంలో చర్చించాలి**
- **నవంబర్ 9న విజయవాడ లో జరిగే రాష్ట్ర సదస్సు విజయవంతం చేయాలిలి గ్రామ/వార్డు వాలంటీర్స్ అసోసియేషన్ జిల్లా గౌరవాధ్యక్షులు మహేష్**
- **ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ**

విశాలాంధ్ర-మదనపల్లె: కూటమి ప్రభుత్వం ఏర్పడి నాలుగు మాసాలు దాటుతున్న నేటికీ వాలంటీర్లకు ఇచ్చిన హామీలు అమలు జరపడంలో కూటమి ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని గ్రామ/వార్డు వాలంటీర్స్ అసోసియేషన్ జిల్లా గౌరవాధ్యక్షులు మహేష్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ ఆరోపించారు. వాలంటీర్ల సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ సోమవారం మదనపల్లి సబ్ -కలెక్టర్ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మహేష్, సాంబశివ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న రెండు లక్షల 60 వేల మంది గ్రామ/వార్డు వాలంటీర్స్ గత రెండు నెలలుగా రాష్ట్ర వ్యాపితంగా వాలంటీర్లకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు చేయాలని,గౌరవ వేతనం 10వేలు చెల్లించాలి వాలంటీర్లు రోడ్ల మీదకు వచ్చి ఆందోళనలు చేపడుతున్న కూటమి ప్రభుత్వం వాలంటీర్ల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు.కరోనా సమయంలో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ప్రజలకు సేవలు అందించిన వాలంటీర్లను రాజకీయ పార్టీకి అంటగట్టడం సమంజసం కాన్నారు. ఎన్ని కల సందర్భంగా వాలంటీర్లను యదావిధిగా కొనసాగిస్తామని,గౌరవ వేతనం 5వేలు నుంచి 10వేలకు పెంచుతామని ఊరూరా తిరుగుతూ చెప్పిన మాటలు నేడు ఎందుకు అమలు చేయడంలేదని వాలంటీర్లకు, రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు నవంబర్ 6వ తేదీన జరగబోయే రాష్ట్ర మంత్రి వర్గ సమావేశంలో వాలంటీర్ల హామీలపై చర్చ జరపాలని పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలని, వాలంటీర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని, గౌరవ వేతనం 10వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.నవంబర్ 9న విజయవాడ లో జరిగే వాలంటీర్ల సదస్సులో వాలంటీర్లు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మాధవ్ కుమార్, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు హరి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు సురేష్ కుమార్, ఏఐటీయూసీ మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరుమల, మురళి, వాలంటీర్స్ అసోసియేషన్ జిల్లా నాయకులు ఫయాజ్, వెంకట శివ, చిరంజీవి, హరిత, దివ్యా,లలిత,మమత కవిత స్వర్ణ, తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలి

విశాలాంధ్ర-మదనపల్లె: వాల్మీకీ బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సమాజ్ రాష్ట్ర కోర్ కమిటీ కన్వీనర్ నాగినేని గోవింద్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు ఏపీవీబీఎస్ నూతన కమిటీ ని నాగినేని గోవిందు, రాష్ట్ర ఎక్సిక్యూటివ్ మెంబర్ మల్లికార్జున ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గోవింద్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్ని ప్రభుత్వాలు మారిన బోయలను ఎస్టీలుగా చేరుస్తామని మాయమాటలు చెబుతున్నారే తప్ప ఇంతవరకు ఆ దిశగా ఒక్క అడుగు కూడా వెరయలేదని మండిపడ్డారు. ఇప్పటికైనా బోయలను ఎస్టీలుగా చేయాలనే తమ ప్రధానమైన డిమాండ్ ను పరిగణనలోకి తీసుకుని కూటమి ప్రభుత్వం ఆ దిశగా ప్రణాళిక ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. బోయ విద్యార్థులను ఎస్టీ లో చేర్చి గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయాలని, కమ్యూనిటి భవనాలు నిర్మించి ఇవ్వాలని కోరారు. అనంతరం నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ సభ్యులకు ధ్రువపత్రాలు అందజేశారు.

ఎన్నికైన నూతన కమిటీ

జిల్లా గౌరవాధ్యక్షులు తలారి శ్రీనివాసులు, కొత్తూరు చిన్న రెడ్డెప్ప, వర్కింగ్ ప్రెసిడెంట్ బొమ్మనపల్లి లక్ష్మన్న, ప్రధాన కార్యదర్శిగా చెన్నం వెంకట్రమణ, కార్యదర్శులు పొరేసు రాజ్ గోపాల్, మేకల లక్ష్మినారాయణ, పారేశి రెడ్డిభాస్కర్, ఎక్సిక్యూటివ్ మెంబర్ కోట రమణ, జిల్లా అధికార ప్రతినిధి కొటుకు శేఖర్, టౌన్ ప్రెసిడెంట్ బర్రా లక్ష్మిపతి, మండల ప్రెసిడెంట్ నాగినేని మల్లికార్జున, రామసముద్రం మండల ఉపాధ్యక్షులు సత్రం కదిరప్ప, మదనపల్లె నియోజకవర్గ అధ్యక్షులు ప్రసాద్, మండల వైస్ ప్రెసిడెంట్ కొత్తేరు శ్రీనివాసులు, మండల కార్యదర్శి పిల్లి కృష్ణమూర్తి లు ఎంపికయ్యారు.

శ్రీ అభయవినాయక స్వామి దేవాలయం
ఎర్రగుంటపల్లి (గ్రా॥), వెదురుకుప్పం (మం॥), చిత్తూరు జిల్లా

e-Procurement Tender

NIT No. TTD-78022(31)/784/2022 Dt: 11.06.2024

దేవాలయ పున:నిర్మాణము పూర్తిచేయుట కొరకు e-Procurement ద్వారా టెండర్లు కోరడమైనది. వివరములకు https:apeprocurement.gov.in వెబ్ సైట్‌ను చూడగలరు.

ఇట్లు
ఆలయ ధర్మకర్త,
జి.మునిరత్నం రెడ్డి, సెల్:7702748049

ముక్కంటి ఆలయానికి పోటెత్తిన భక్తులు

దీపాలు వెలిగించేందుకు ప్రత్యేక స్థలాలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: కార్తీక మాసం మొదటి సోమవారం కావడంతో శ్రీకాళహస్తీశ్వరాలయం భక్తులతో కిటకిటలాడింది. తెల్లవారుజామున 4 గంటలకే ఆలయంలోని క్యూ లైన్లు అన్నీ నిండిపోయాయి. స్వామి అమ్మవార్ల దర్శనానికి, అభిషేకాలు చేయించడానికి, రాహుకేతు పూజలకు, దీపాలు వెలిగించడానికి భక్తులు విశేషంగా తరలి వచ్చారు. దీంతో ఆలయ ఆవరణ భక్తులతో కళకళలాడింది. కార్తీక మాసం సందర్భంగా ఆలయ ఆవరణలో దీపాలను వెలిగించడానికి అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. శివయ్య గోపురం వద్ద తాత్కాలికంగా షెడ్డు నిర్మించారు. అయితే భక్తులు ఎక్కడపడితే అక్కడ దీపాలు పెడుతుండడంతో సిబ్బంది వారితో వాగ్వాదానికి దిగారు. ఈవో కార్యాలయానికి సమీపంలో ఉన్న బిల్వ వృక్షం వద్ద దీపాలు పెడుతున్న భక్తులతో సెక్యూరిటీ సిబ్బంది, పారిశుధ్య సిబ్బంది దురుసుగా ప్రవర్తించారు. దీంతో భక్తులు తిరగబడ్డారు. దీపాలు వెలిగించే స్థలాన్ని చూపాలని వారితో వాగ్వాదానికి దిగారు. తెల్లవారు జాము నుంచి ఆలయంలో రద్దీ ఉండడంతో స్వామి అమ్మవారి దర్శనానికి మూడు గంటలకు పైగా సమయం పట్టింది. రాహు కేతు పూజలకు రెండు గంటలకు పైగా సమయం పట్టడంతో భక్తులు వేచి ఉండాల్సి వచ్చింది.

టెన్నిస్‌లో సత్తా చాటిన విద్యార్థికి సన్మానం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: టెన్నిస్‌లో సత్తా చాటిన ఎంజీఎం కళాశాల విద్యార్థి అబుబాకర్‌ను సోమవారం కళాశాల డైరెక్టరు గుడ్లూరు ఐశ్వర్య సన్మానించారు. కాకినాడలో డీఎస్ఏ స్టేడియంలో అండర్-19 రాష్ట్ర స్థాయి టెన్నిస్ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో అబుబాకర్ మూడవ స్థానంలో నిలిచి... జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ నేపథ్యంలో అబుబాకర్ ను గుడ్లూరు ఐశ్వర్య సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. ఆ దిశగా తమ పిల్లలకు క్రీడలు పట్ల తల్లిదండ్రులు అవగాహన కల్పించి ప్రోత్సహించాలన్నారు. క్రీడలతో విద్యార్థుల్లో శారీరక దారుఢ్యం పెరగడంతో పాటు ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఆలోచన పరంగానూ ఉత్సాహంగా ముందుంటారని ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం కళాశాల ప్రిన్సిపల్ వి.ఎస్ రత్నం, విద్యార్థి తండ్రి తహలీల్ పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలి

విశాలాంధ్ర-చిల్లకూరు: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాక ముందు రాష్ట్ర ప్రజలకు అందచేస్తామని హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను తక్షణమే అమలు చేయాలని కోరుతూ సోమవారం తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ శుభమ్ బన్సల్ ను కలసి వ్యవసాయ కార్మిక సంఘం తిరుపతి జిల్లా సమితి తరపున, వ్యవసాయ కార్మికసంఘం తిరుపతి జిల్లా అధ్యక్షులు తులసి రాజన్ వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సంజాద్ బీ, యం.బాబు, ఖాదర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

ప్రతి రైతుకి పెట్టుబడి సాయం అందించాలి

విశాలాంధ్ర-గూడూరు: ప్రతి రైతుకి వెంటనే పెట్టుబడి సాయం అందించాలని గూడూరు సీపీఐ నియోజక వర్గ కార్యదర్శి జి.శశి కుమార్ పేర్కొన్నారు. సోమవారం గూడూరు పట్టణంలోని సచివాలయంలో సీపీఐ నాయకులు రైతులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు శశి కుమార్ మాట్లాడుతూ 2024వ సంవత్సరంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే పెట్టుబడి సాయం 20 వేల రూపాయలు అందిస్తామని హామీ ఇచ్చారు అని, అది ఇప్పటివరకు కూటమి ప్రభుత్వం అమలు చేయలేదని పేర్కొన్నారు. గత ప్రభుత్వ విధానాల వలన మన రాష్ట్రంలో ప్రతి రైతు పై 2 లక్షల 45 వేల రూపాయలు రుణం ఉందని పేర్కొన్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో రాయలసీమ జిల్లాల్లో కరువు పరిస్థితి, కోస్తా తీరప్రాంతాల్లో భారీ వర్షాలు వరదలు ముంచెత్తాయి అన్నారు. రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. ఖరీఫ్ సీజన్లో 12 లక్షల ఎకరాల్లో రైతులు పంటలు వేయలేకపోయారన్నారు. ప్రస్తుతం రబీ సీజన్ ప్రారంభమైందని రైతులుకు ప్రకటించిన పెట్టుబడి సాయాన్ని అందించాలన్నారు. రాష్ట్రంలో సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణం గత ఐదు ఏళ్లుగా అటకెక్కిందని, పోలవరం ప్రాజెక్టు కొరకు నిధులు మంజూరుకు కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. విశాఖ ఉక్కును ప్రైవేట్ పరం కాకుండా ఆదుకోవాలని పేర్కొన్నారు. ప్రస్తుతం రబీ సీజన్‌లో రైతాంగం సాగు చేస్తున్న పంటలు అన్నింటికీ రాష్ట్ర ప్రభుత్వం పంటలు భీమా సొమ్మును ప్రభుత్వమే భరించి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి కాలేషా, ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి చంద్రయ్య, బికేఏంయు అధ్యక్షులు అంకయ్య, ప్రజా నాట్య మండలి జిల్లా నాయకులు మస్తా నయ్య, ఏఐఎస్ఎఫ్ నియోజక వర్గ నాయకులు యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారమే లక్ష్యం

తహసీల్దారు మధుసూదనరావు

విశాలాంధ్ర-తొట్టంబేడు: భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రామీణ ప్రాంతాల్లో రీ సర్వే గ్రామ సభలు నిర్వహిస్తున్నామని తొట్టంబేడు తహసీల్దారు యు. మధుసూదనరావు చెప్పారు. తొట్టంబేడు మండలం కంచనపల్లెలో సోమవారం రీ సర్వే గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా భూ సమస్యలకు సంబంధించిన వినతులను ప్రజల నుంచి ఆయన తీసుకున్నారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఈ సమస్యలు వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఇక గ్రామ సభల ప్రాధాన్యత, లక్ష్యం గురించి ప్రజలకు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇన్స్ పెక్టరు ఆఫ్ సర్వే రాఘవయ్య, మండల సర్వేయరు హరినాథ్, కంచనపల్లి వీఆర్వోల సంధ్య, సచివాలయ సర్వేయర్లు విజయ లోకేష్, సుకన్య, అంజలి, సూర్య, మహేష్, సుబ్రహ్మణ్యం, కమ్యూనిటీ సర్వేయరు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని పెంపొందించుకోవాలి

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిరం పాఠశాలకు రోటరీ వెస్ట్ క్లబ్ ఆధ్వర్యంలో పది వేల రూపాయాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి దాతగా ఎస్.వి.రత్నం చారిటీస్ నిర్వాహకులు శ్రీ కంటి రామ్మోహన్ రావు మనువడు ఆర్యన్ దాతగా వ్యవహరించారు. ఈ సందర్భంగా సీనియర్ రొటేరియన్ ఎల్లసిరిగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని పెంపొందించుకోవాలి అన్నారు. శ్రీ కంటి సేవలు అభినందనీయం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జోనల్ సెక్రటరీ ధనుంజయ రెడ్డి, అధ్యక్ష, కార్యదర్శి నాగులు, గిరి బాబు, డి.వి.బాల సుబ్రమణ్యం, ప్రసాద్, బాల రామి రెడ్డి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

పాము కాటుతో విద్యార్థి మృతి

విశాలాంధ్ర-వాకాడు: పాముకాటుతో పంట్రంగం చరణ్(14)అనే విద్యార్థి మృతి చెందిన సంఘటన బాలిరెడ్డి పాలెం గ్రామంలోని బండ్ల దిబ్బ దళితవాడలో చోటుచేసుకుంది.కుటుంబ సభ్యుల వివరాలు మేరకు ఆదివారం రాత్రి చరణ్ తన తండ్రి మస్తానయ్యతో కలిసి తన గృహంలో నిద్రిస్తున్న సమయంలో పాము కాటుకిగిరి కావడంతో హుటాహుటిన వాకాడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అక్కడినుండి మెరుగైన వైద్య నిమిత్తం నెల్లూరుకి తరలిస్తుండగా మార్గం మధ్యలో చరణ్ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ముక్కుపచ్చలారని విద్యార్థి చరణ్ మృతి చెందడంతో బండ్లదిబ్బ దళితవాడ శోకసముద్రంలో మునిగిపోయింది.

ముక్కంటి సేవలో మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీనాయుడు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామిని సోమవారం శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు ఎస్సీవీనాయుడు దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఈయనకు స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ బయట ఎస్సీవీనాయుడు మాట్లాడుతూ... కార్తీక సోమవారం నాడు వాయులింగేశ్వరుడు అయిన పరమశివుణ్ణి దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రజలు, భక్తులు అందరూ ఆ వాయులింగేశ్వరుణ్ణి దర్శించుకుని, ఆయన ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోగినేని భాస్కర్ నాయుడు, వినయ్ పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు పని కల్పించాలి

- సీపీఐ నియోజక వర్గ కార్యదర్శి శశి కుమార్

విశాలాంధ్ర-గూడూరు: చిల్లకూరు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఉపాధి కూలీలకు సక్రమంగా వందరోజుల పని కల్పించాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జి.శశి కుమార్ పేర్కొన్నారు. సోమవారం గూడూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనాకి సీపీఐ నాయకులు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శశి కుమార్ మాట్లాడుతూ చిలుకూరు మండలంలో ఏపీవో ఉపాధి హామీ చట్టాన్ని తన చేతిలో చుట్టంగా చేసి ఉపాధి కూలీలకు పని లేకుండా చేస్తున్నారన్నారు. ఉపాధి హామీ చట్టంలో ప్రతి కుటుంబానికి వంద రోజులు పని కల్పించాలని ఉన్నాగాని, ఏపీవో కొన్ని పంచాయతీల్లో సగం పని దినాలు కూడా నిర్వహించకుండా కాలయాపన చేస్తూ ఉపాధి కూలీలకు అన్యాయం చేస్తుంది అన్నారు. ఇకనైనా ఏపీవో సక్రమంగా ఉపాధి హామీ పనులను నిర్వహించి ఉపాధి కూలీలకు జీవనోపాధి కల్పించాలని పేర్కొన్నారు. అదేవిధంగా చిల్లకూరు మండలంలో తొలగించిన ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లను వెంటనే తీసుకొని వారికి పని కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నియోజక వర్గ అధ్యక్షులు ఏంబెటి చంద్రయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు అంకయ్య, మస్తా నయ్య, ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ నాయకులు యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములు కొనుగోలు చేసే వారిపై చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: దళిత, గిరిజనులకు ప్రభుత్వం పంపిణీ చేసిన భూములు కొనుగోలు చేసే వారిపై చర్యలు తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు తులసి రాజన్, జిల్లా సహాయ కార్యదర్శి మించల శివకుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వారు సోమవారం శ్రీకాళహస్తి ఆర్డీవో భానుప్రకాశ్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో గతంలో ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసిన భూములను కొందరు పెద్దలు తక్కువ ధరకే కొనుగోలు చేస్తున్నారన్నారు. ఇలా చేయడం వలన దళిత, గిరిజనులు తమ జీవనాధారం కోల్పోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి ఈ భూములు విక్రయించకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకు ఆర్డీవో భానుప్రకాశ్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో రాజయ్య, మణి, వెంకటమ్మ, వినాయక, రత్నమ్మ, నాగేశ్వరి, లతమ్మ, గోపి తదితరులు పాల్గొన్నారు.

శునకాలకు జనన నియంత్రణ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణాన్ని రేబీస్ రహిత ప్రాంతంగా చేయడం లక్ష్యంగా తిరుపతికి చెందిన అనిమల్ కేర్ ల్యాండ్ సంస్థ సహకారంతో తగు చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ కమిషనర్ బి.గిరి కుమార్ సోమవారం తెలిపారు. ఇందులో భాగంగా పట్టణంలోని వీధి శునకాలను శిక్షణ పొందిన నిపుణులచే వాటికి ఎలాంటి హాని కలుగకుండా ప్రత్యేక వాహనంలో తూకివాకంలో సమీపంలోని అనిమల్ కేర్ ల్యాండ్ కు తరలించి... శిక్షణ పొందిన పశు వైద్యులతో శస్త్ర జనన నియంత్ర శస్త్ర చికిత్సలు చేయించి... వారం రోజులపాటు తగు జాగ్రత్తలు తీసుకుని, రేబీస్ టీకాలు వేసిన తర్వాత తిరిగి పట్టుకున్నచోటే వదులుతారన్నారు. ఇందులో గుర్తుగా చెవికి 'వి' ఆకారంలో కత్తిరించి వుంటుందన్నారు. తొలి రోజు 36 శునకాలను పట్టుకున్నారన్నారు. ఈ కార్యక్రమం వలన కుక్కకాటు సమస్యను గణనీయంగా తగ్గించవచ్చని పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ ఎన్వీ శ్రీకాంత్ బాబు అన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ సలహా ప్రకారం శునకాల సమస్యకు శాశ్వత పరిష్కారం వాటి జనాభాను నియంత్రించడమేనన్నారు. ఇందుకు పట్టణ ప్రజలు సహకరించాలని ఎన్విరాన్ మెంటల్ ఇంజనీరు తేజస్విని, శానిటరీ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ, మోతీలాల్ విజ్ఞప్తి చేశారు.

7న ఏడు గంగమ్మల ఆలయ కుంభాభిషేకం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయానికి అనుబంధంగా శ్రీకాళహస్తి పట్టణంలోని ముత్యాలమ్మగుడి వీధిలో వెలసిన ఏడుగంగమ్మల ఆలయ కుంభాభిషేకం ఈ నెల 7వ తేదీ నిర్వహించనున్నట్లు కార్యనిర్వహణాధికారి టి.బాపిరెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 7న సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని... 8న ఉదయం ధనస్సు లగ్నం నందు కుంభాభిషేకం చేస్తామని ఆయన తెలిపారు. భక్తులు ఈ వేడుకల్లో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరుకున్నారు.

శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాల బుక్ లెట్ ఆవిష్కరించిన టీటీడీ ఈవో

విశాలాంధ్ర-తిరుపతి: తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో నవంబరు 28 నుండి డిసెంబరు 6వ తేదీ జరుగనున్న కార్తీక బ్రహ్మోత్సవాల రోజువారి కార్యక్రమాల బుక్ లెట్ ను సోమవారం టీటీడీ ఈవో శ్రీ జె.శ్యామలరావు ఆవిష్కరించారు. తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనంలో గల ఈవో కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు నవంబరు 28వ తేదీ ధ్వజారోహణంతో ప్రారంభమవుతాయన్నారు. డిసెంబరు 2వ తేదీ గజవాహనం, డిసెంబరు 3న బంగారు రథం, డిసెంబరు 5న రథోత్సవం, డిసెంబరు 6వ పంచమితీర్థం వుంటుందని తెలిపారు. భక్తులు విశేషంగా పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ జేఈవో వీరబ్రహ్మం, డెప్యూటీ ఈవోలు గోవింద రాజన్, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు. వాహనసేవల వివరాలు 28న ఉదయం – ధ్వజారోహణం,రాత్రి– చిన్నశేషవాహనం, 29 పెద్దశేషవాహనం, హంసవాహనం, 30న ముత్యపుపందిరి వాహనం,సింహవాహనం, డిసెంబరు 1న కల్పవృక్ష వాహనం, హనుమంతవాహనం 02న పల్లకీ ఉత్సవం – వసంతోత్సవం,గజవాహనం, 03న సర్వభూపాల వాహనం – సాయంత్రం – స్వర్ణ రథం, గరుడవాహనం, 04న సూర్యప్రభ వాహనం,చంద్రప్రభ వాహనం, 05న రథోత్సవం అశ్వ వాహనం, 06న పంచమితీర్థం, రాత్రి– ధ్వజావరోహణం.

జర్నలిస్టుల అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేస్తాం

ఘనంగా శ్రీకాళహస్తి నూతన ప్రెస్‌క్లబ్ కార్యాలయం ప్రారంభం: ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిధిలోని జర్నలిస్టుల అభివృద్ధి, సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానని, జర్నలిస్టుల సొంతింటి కల తమ ప్రభుత్వం నెరవేర్చి తీరుతుందని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని స్థానిక కూరగాయల మార్కెట్ సమీపంలోని పాత మీసేవ మిద్దెపైన శ్రీకాళహస్తి నూతన ప్రెస్‌క్లబ్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి ప్రారంభించారు. ప్రారంభోత్స వానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు పాత్రికేయులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పాత్రికేయులను ఉద్దేశించి ఆయన మాట్లా డుతూ శ్రీకాళహస్తి పట్టణ నడిబొడ్డున మూడు సెంట్ల స్థలం కేటా యించి, నిర్ణీత కాలంలోనే శ్రీకాళహస్తి ప్రెస్‌క్లబ్ కార్యాలయానికి శాశ్వత భవనాన్ని నిర్మించి ఇస్తామని తెలిపారు. అందులో భాగంగా తాత్కాలికంగా పట్టణ నడిబొడ్డున మున్సిపల్ పరిధిలోని మున్సిపల్ భవనాన్ని పాత్రికేయుల విజ్ఞప్తి మేరకు శ్రీకాళహస్తి ప్రెస్‌క్లబ్‌కు తాత్కాలిక ప్రెస్‌క్లబ్ భవనాన్ని కేటాయించడం జరిగిందని తెలిపారు. పాత్రికేయులు స్వేచ్ఛగా తమ వృత్తిని కొనసాగించవచ్చని, ఎదైనా తప్పు జరిగితే ఎలా పడితే అలా కాకుండా వివరణ కోరి వార్తలు రాస్తే బాగుంటుందని అన్నారు. అదే విధంగా పది రోజుల్లోనే శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిధిలోని పాత్రికేయులు ఇన్సూరెన్స్ డబ్బులు తానే చెల్లించి, ఇన్సూరెన్స్ కల్పించనున్నట్లు తెలిపారు. ప్రెస్‌క్లబ్ సభ్యుల కొరకు రూ.20 లక్షల సంక్షేమ నిధిని ఏర్పాటు చేస్తామని చెప్పారు. ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులుగా నియమితులైన వారు బాధ్యతగా పనిచేసే పాత్రికేయులకు ఆదర్శంగా నిలవాలని కోరారు. అనంతరం పాత్రికేయులు శాసనసభ్యులను పూలమాల, శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ కోటేశ్వర బాబు , ప్రధాన కార్యదర్శి పోలూరు హరీష్ రాయల్ ,టిడిపి పట్టణ అధ్యక్షులు విజయకుమార్ నాయుడు, శ్రీకాళహస్తి జెడ్పిటిసి కాపిరెడ్డి వెంకట సుబ్బారెడ్డి, టిడిపి రాష్ట్ర మైనార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి సాకీర్ ఆలీ, లక్కమనేని మధుబాబు, తాటిపర్తి రవీంద్ర నాథ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ నాగమల్లి దుర్గాప్రసాద్, వినయ్, బాలాజీ రెడ్డి, వన్ టౌన్ సిఐ గోపి, వివిధ శాఖల ప్రభుత్వాధికారులు,టిడిపి నాయకులు, కార్యకర్తలు, పాత్రికేయులు పెద్ద ఎత్తున పాత్రికేయులు పాల్గొన్నారు.

నాణ్యమైన విత్తనాలు విక్రయించాలి: ఏ వో

ఆకస్మికంగా దుకాణాల తనిఖీ

విశాలాంధ్ర – బుచ్చినాయుడు కండ్రిగ : రైతులకు న్యాయమైన విత్తనాలు ఎరువులను విక్రయించాలని మండల వ్యవసాయ శాఖ అధికారి భారతి హెచ్చరించారు. మండల కేంద్రంలో సోమవారం మూడు విత్తనాలు విక్రయాల దుకాణాలను విత్తనాలు నిల్వ చేసిన గోదాంలను ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె వ్యాపారస్తులతో మాట్లాడుతూ ఈ ఏడాది సకాలంలో వర్షాలు కురుస్తున్నాయని నాణ్యమైన విత్తనాలు చేరువులు పురుగుమందులు ఇచ్చి రైతులకు మేలు చేకూరే విధంగా వ్యాపారస్తులు నాణ్యమైన విత్తనాలు విక్రయించాలన్నారు. విత్తనాలు ఎరువులు అమ్మకంపై రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలని సూచించారు విత్తనాలు కోళ్లు కొనుగోలు చేసిన రైతులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలన్నారు, రైతులకు విత్తనాలను విక్రయించే సమయంలో మొలకెత్తిన మూటను వారికి చూపించిన తర్వాతే విత్తనాలు విక్రయించాలన్నారు లేనిచో శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతిరోజు వ్యాపారి రోజువారి ఎరువుల విత్తనాలు నిలువల నోటీసు బోర్డుపై నమోదు చేయాలన్నారు. ధరల పట్టికను బోర్డుపై రాసి ఉంచాలన్నారు.

ప్రకృతి వ్యవసాయ కూరగాయలు కొనుగోలు

విశాలాంధ్ర –ఓజిలి: మండల కేంద్రమైన ఓజిలి మండల పరిషత్ కార్యాలయం ఆవరణములో సోమవారం మండలానికి చెందిన ప్రకృతి వ్యవసాయం సిబ్బంది ఎలాంటి పురుగుమందులు వాడకుండా పండించిన అరటి, వంకాయలు కూరగాయలను, బెండకాయలు మునగకాయలు, ఆకుకూరలు జామ పండ్లు, కూరగాయలను మినీ రైతు బజార్ ఏర్పాటు చేశారు. మండల అధికారులు, సిబ్బంది, ప్రజలు ఈ కూరగాయలను కొనుగోలు చేశారు.

విద్యార్థులచదువుపై తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలి

విశాలాంధ్ర-పాకాల : విద్యార్థుల చదువులపై తల్లిదండ్రులు సైతం శ్రద్ధ చూపాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మోహిద్దీన్ భాషా తెలిపారు. సోమవారం స్థానిక పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ మోహిద్దీన్ భాష అధ్యక్షతన పేరెంట్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న కాలానుగుణంగా తల్లిదండ్రులు సైతం విద్యార్థుల చదువులు పైన ప్రత్యేకమైన శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందన్నారు. కళాశాలలో చేపడుతున్న బోధన , పరీక్షల గురించి వివరించారు. ప్రతిరోజు విద్యార్థులు కళాశాల నుండి ఇంటికి రాగానే కళాశాలలో బోధించిన పాఠాలు, కళాశాలలో నిర్వహిస్తున్న పరీక్షలపైన తమ పిల్లలను విచారించాలన్నారు. అనంతరం కళాశాలలో విద్యార్థుల క్రమశిక్షణ, హాజరు, పరీక్షల్లో సాధించిన మార్కుల గురించి అధ్యాపకులు విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రాజేష్ కుమార్ , బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బేబీశ్వర్ రెడ్డి అధ్యాపకులు ఈశ్వర బాబు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎరువులు అధిక ధరకు అమ్మితే చర్యలు: ఏవో

విశాలాంధ్ర -పెళ్లకూరు: మండలంలోని చెంబెడు, పెళ్లకూరు, నెలబల్లి, శిరసనం బెడు రాజుపాలెం, గ్రామాలలో విత్తనాల, ఎరువుల దుకాణ పరిశీలించగా ఎక్కువ ధరలకు అమ్మినట్లయితే ఎంతటి వారిపై నైనా కఠిన చర్యలు తీసుకుంటామని ఏవో ప్రవీణ తెలియజేశారు. రైతులకు మేలైన విత్తనాలు, ఎరువులు ఎప్పటికప్పుడు బోర్డు తయారు చేసి ఎంత ధర అనేది పట్టిక పై రాయడం చేయాలని ఏవో ప్రవీణ తెలియజేశారు. తక్కువ క్వాలిటీ గల విత్తనాలు అమ్మినట్లయితే వారి లైసెన్సు క్యాన్సల్ చేస్తామని తెలియజేశారు. విత్తనాల కొన్న రైతుకు బిల్లు ఇవ్వాలని రైతులందరూ బిల్లును తీసుకొని జాగ్రత్తగా ఉంచుకోవాలని విత్తనాల లోపాలు ఉంటే మా దృష్టికి తీసుకొస్తే రసీదు బిల్లును చూసి వారిపై చర్యలు తీసుకుంటామని ఏవో ప్రవీణ తెలియజేశారు. రబి సీజన్ కాలంలో రైతులకు కావలసిన విత్తనాలను ఎరువులను సకాలంలో అందించాలని ఆమె తెలియజేశారు.

మిట్స్‌లో నాణ్యత నియంత్రణపై గెస్ట్‌లెక్చర్

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్, మదనపల్లె కళాశాల నందు సివిల్ ఇంజనీరింగ్ విభాగము వారు నిర్మాణంలో నాణ్యత నియంత్రణ పై గెస్ట్ లెక్చర్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా క్లోడీ డయాస్, మేనేజర్, శోభాలిమిటెడ్, బెంగళూరు పాల్గొన్నారు. కార్యకమం లో ఆయన మాట్లాడుతూ నిర్మాణ రంగంలో తాజా పద్ధతులు మరియు ప్రమాణాలపై అధ్యాపకులు మరియు విద్యార్థులను ద్రుష్టి సారించాలని ఆయన అన్నారు. ముక్యంగా నిర్మాణ నాణ్యత నిర్వహణలో నాణ్యత నియంత్రణ, వినూత్న పద్ధతులు, మన్నిక, సామర్థ్యాన్ని పెంచే ఉత్తమ అభ్యాసాల ను తెలుసుకోవాలని, వేగంగా విస్తరిస్తున్న నిర్మాణ రంగంలో, ఒక ప్రాజెక్ట్ యొక్క భద్రత, మన్నిక మరియు విజయం కోసం అధిక నాణ్యత ప్రమాణాలను నిర్వహించడం చాలా అవసరం అని అన్నారు. ప్రాజెక్ట్‌లు సకాలంలో, బడ్జెట్‌లో పూర్తయ్యేలా మరియు అవసరమైన అన్ని భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చేయడంలో నిర్మాణంలో నాణ్యత నియంత్రణ కీలక పాత్ర పోషిస్తుంది అని అన్నారు. నివాస గృహాల నుండి వాణిజ్య భవనాల వరకు మరియు మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల నుండి పారిశ్రామిక అభివృద్ధి వరకు, సమర్థవంతమైన నాణ్యత నియంత్రణ చర్యలు ఉన్నతమైన ఫలితాలకు, ఖాతాదారుడు (క్లయింట్) సంతృప్తిని పెంచడానికి మరియు నిర్మాణ సంస్థలకు మెరుగైన ఖ్యాతిని కలిగిస్తాయి అని అన్నారు. ముక్యంగా నేటి నిర్మాణ పరిశ్రమలో, నాణ్యత నియంత్రణ ను తనిఖీ చేయడానికి గ్రౌండ్ నుండి నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలి. అలా ఇవ్వడం ద్వారా, నిర్మాణ సంస్థలు స్థిరమైన వృద్ధిని సాధించగలవు అని, సురక్షితమైన నిర్మాణాలను నిర్మించగలవు అని అన్నారు. ఖాతాదారులకు విలువను అందించగలవు. నాణ్యత నియంత్రణలో పెట్టుబడి పెట్టడం ఆస్తులను రక్షించడం మరియు ప్రమాదాన్ని తగ్గించడమే కాకుండా పరిశ్రమలో నమ్మకాన్ని మరియు సానుకూల ఖ్యాతిని కూడా పెంచుతుంది. నాణ్యత, అన్నింటికంటే, ప్రతి గొప్ప నిర్మాణాన్ని నిర్మించే పునాది అని విద్యార్థులకు మరియు అధ్యాపకులకు ఆయన తెలిపారు. ఈ కార్యకమం అమెరికన్ సొసైటీ ఆఫ్ సివిల్ ఇంజనీర్స్ ఆధ్వర్యం లో నిర్వహించినట్లు కళాశాల సివిల్ విభాగాధిపతి డాక్టర్ దీపాంకర్ రాయ్ అన్నారు. ఈ కార్యక్రమం లో కోఆర్డినేటర్ డా. సోను కుమార్ గుప్తా, డాక్టర్ ప్రియమ్ నాథ్ భౌమిక్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

గజదాడులను అరికట్టేందుకు శాశ్వత పరిష్కారం చూపండి

డిఎఫ్ఓకు విన్నవించిన రైతు సంఘం నాయకులు

విశాలాంధ్ర-పలమనేరు: ఏనుగుల దాడుల నుండి రైతులను,పంటలకు పూర్తి రక్షణ కల్పించి గజదాడులను అరికట్టేందుకు శాశ్వత పరిష్కారం చూపాలని రైతుసంఘం జిల్లా అధ్యక్షులు ఉమాపతి నాయుడు ఆద్వర్యంలో సోమవారం జిల్లా అటవి శాఖ అధికారి భరణి కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలలో సుమారు 3 లక్షలపైన రైతు కుటుంబాలు పూర్తిగా వ్యవసాయాన్ని నమ్ముకుని కాయకష్టంతో జీవిస్తున్నారు ఈ నేపథ్యంలో కొన్ని సంవత్సరాలుగా ఏనుగులు కర్నాటక రాష్ట్రం నుంచి గుంపుల వారీగా చిత్తూరు జిల్లాలోని అడవి ప్రాంతాలైన కుప్పం.రామకుప్పం. పలమనేరు.బంగారుపాళ్యం.పులిచర్ల.తదితర ప్రాంతాల్లో ఎక్కువగా ఏనుగులు సంచారం చేస్తూ ఇప్పటికి జిల్లాలో వీటి సంఖ్య సుమారు 120 ఏనుగులు అందులో కొన్ని ఏనుగులు అనేక కారణాలతో మరణించగా ఇంకనూ వంద ఏనుగులపైన ఉన్నాయి.ఇవన్నీ ప్రాంతాలవారిగా విడిపోయి అడవి ప్రాంతాల్లో ఉంట్టూ సమీప పంటపొలాలపై రాత్రి పగలు తేడా లేకుండా ప్రతినిత్యం పంటలను ధ్వంసం చేయడమే కాకుండా పొలాల వద్ద నివాసముంటున్న ఇళ్ళను .పశువుల షెడ్లను. పట్టుపురుగుల షెడ్లను. ధ్వంసం చేయడమే కాకుండా గ్రామాలపై చొరబడి మూగజీవాలైన పాడి పశు వులను.గేదెలను.గొర్రెలను.మేకలను సైతం లెక్క చేయక చంపేస్తున్నాయి. వీటిని తరిమెందుకు ప్రయత్నిస్తున్న అటవిశాఖ అధికారులతోపాటు రైతులపై కూడా అతి క్రూరంగా తిరగబడి ఇప్పటికే ఎంతోమందిని పొట్టన పెట్టుకుంటున్నాయి మరికొందరు బలమైన గాయాలతో ఇప్పటికీ కోలుకోలేని స్థితిలో మంచానికే పరిమితమై కొట్టుమిట్టాడుతున్నారు .ఇలాంటి సంఘటనలు పలమనేరు . కుప్పం.రామకుప్పం.పులిచర్ల.పరిసర ప్రాంతాల్లో ఎక్కువగా జరుగుతూనే ఉన్నాయి. రైతులు పొలాల వద్ద పంటలను కాపాడుకునేందుకు ప్రతినిత్యం రాత్రిళ్ళు కంటిమీద కునుకు లేకుండా నిద్రలు మేల్కొని పొలాల వద్ద అగ్గి మంటలు వెలిగిస్తూ టపాసులు పేలుస్తున్నా కూడా ఏదోఓవైపున వచ్చి ధ్వంసం చేస్తూనే ఉన్నాయి. వీటి భయాలకు పొలాల వద్దకు వెళ్ళలేక భయభ్రాంతులకు గురౌతున్నారు. రైతులకు వ్యవసాయమే వారి కుటుంబ జీవనాధారం ఇలాంటి సందర్భంలో పంటపెట్టుబడులకు లక్షలాది రూపాయలు అప్పులు చేసి వేసుకున్న పంటలకు పగటిపూట వేలకొలది కోతుల బెడద.రాత్రి పూట ప్రతినిత్యం గుంపులవారీగా ఏనుగులు.వీటికి తోడు అడవి పందుల బెడదలతో రైతులు వేసిన పంటలు పూర్తిగా చేతికందక పంటలపై తీసిన అప్పులను కట్టలేక అప్పులపాలై అలమటిస్తున్నారు .మరికొందరు చేసిన అప్పులను కట్టలేక ఆత్మహత్యకు పాల్పడుతున్నారు. ఒకవైపు ఏనుగులు . మరోవైపు అడవి పందులు.కోతుల బెడదలతో కొన్ని ప్రాంతాల్లో పంటలు వేయక బీడు భూములుగా వదిలేస్తున్నారు. ప్రస్తుత పంటపెట్టుబడులు. భారీగా పెరిగాయి .ఈ నేపథ్యంలో ఏనుగుల వలన జరిగే పంట ప్రాణనష్టాలకు ప్రస్తుత ప్రభుత్వం ఇస్తున్న నష్టపరిహారం ఎక్కడికీ సరిపోదు.వంద శాతం పంట నష్టానికి ప్రభుత్వం ఇస్తున్న నష్టపరిహారం 10 శాతం కూడా ఇవ్వడం లేదు. అదికూడా పంటలకు మాత్రమే .ఇళ్ళు. పశువుల షెడ్లు. వ్యవసాయ బోరు మోటార్లు .పైపులు .ఇతర మరికొన్ని వాటిని నష్టపరిస్తే ఏమి ఇవ్వమని అంటున్నారు .ఏనుగులతో పాటు అడవి జంతువులవలన జరిగే నష్టాలను వ్యవసాయానికి సంబంధించిన అన్ని పంటలకు బోర్లుతో పాటు సంబంధించిన వాటన్నిటికి కూడా నష్టపరిహారం ఇవ్వాలి. ప్రస్తుతం ప్రభుత్వం ఇస్తున్న నష్టపరిహారాన్ని రెండు రెట్లు పెంచి పంటలు వారీగా పంటపెట్టుబడులకు అనుగుణంగా ప్రస్తుత మార్కెట్ రేటు ప్రకారం ఇవ్వాలి.అదేవిధంగా పంటలపై ఏనుగుల తోపాటు అడవి పందులు కూడా ఎక్కువగా నష్టపరు స్తునేవున్నాయి .కావున ఏనుగులతో పాటుగా అడవి పందులకు కూడా సమానంగా నష్టపరిహారము ఇప్పించి అడవి సమీపంలోని రైతులు పంటపొలాలను కాపాడుకునేందుకు అటవి శాఖ అధికారుల ఆమోద మేరకు.ఇద్దరు లేక ముగ్గురు రైతులు కలిసి పొలాలకు సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు కొరకు వంద శాతం పూర్తి సబ్సిడీలతో ప్రభుత్వం వెంటనే ఇలాంటి రైతులకు వెసులుబాటు కల్పించాలి .ఏనుగులు సంచరిస్తున్న ప్రాంతాల్లో అటవి శాఖ అధికారులతోపాటు ట్రాకర్స్ ల సంఖ్యను కూడా పెంచి వారికి కావలసిన మౌళి సదుపాయాలను ఏర్పాటు చేసి పంటపొలాలపై ఏనుగులు రాకుండా చర్యలు తీసుకోవాలి.అదేవిధంగా గతంలో పలమనేరు అటవి సమీప ప్రాంతాల్లో ఏనుగులు పంటపొలాలపై రాకుండా కొన్ని చోట్ల కందకాల తోపాటు సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు.కొన్ని చోట్ల గుట్టలు. బండరాళ్ళు ఉన్న ప్రాంతాలలో అలాగే వదిలేశారు.అప్పట్లోచేపట్టిన పనులన్నీ పూర్తిగా పాడైపోయి. అధిక వర్షాలకు కందకాలు పూర్తిగా పూడిపోయాయి.వీటి కొరకు అప్పటి ప్రభుత్వం కోట్లాది రూపాయల ఖర్చు చేసి కాంట్రాక్టర్లు లాభ పడినారే కానీ (ప్రజాధనం వ్రుదా తహా అన్నట్టు) దీనివలన రైతులకు ఏమాత్రం ఉపయోగం లేదు.గత ప్రభుత్వంలో పలమనేరు సమీపంలోని ఇందిరానగర్ నుండి గబ్బిళకోటూరు వరకు కర్నాటక న్యూ మోడల్ తో హ్యాంగింగ్ సోలార్ ఫెన్సింగ్ లను కొంత దూరం వేసి ఆపేశారు. ఇంకనూ ఇందిరానగర్ నుండి దొమ్మర పాపమ్మ గుడికి అవతల చెత్త పెంట వరకూ సోలార్ ఫెన్సింగ్ వెంటనే ఏర్పాటు చేయాలి .అదేవిధంగా అనేక ప్రాంతాల్లో ఇప్పటివరకు చాలా పెండింగులో ఉన్నాయి అలాంటి చోట హ్యాంగింగ్ సోలార్ ఫెన్సింగ్ వెంటనే ఏర్పాటుచేసి .పూడిపోయిన కందకాలను మళ్ళీ పూడికతీయించాలి ఏనుగులకు అడవుల్లో ఆహార ఉత్పత్తుల కోసం వాటికి కావలసిన మేత నీటి కుంటలతో పాటు అనేక మౌళిక సదుపాయాలను ఏర్పాటు చేసి. ఏనుగులు పంటపొలాలపై రాకుండా వాటి శాశ్వత నివారణ చర్యల కోసం మనకు పక్కనున్న కర్నాటక. తమిళనాడు .కేరళ మహారాష్ట్ర .తదితర రాష్ట్రాల్లో చేపడుతున్న విదానాన్ని పరిశీలించి అక్కడ రైతులకు ఇస్తున్న నష్టపరిహారం జీఓల విదానాన్ని అనుసరించి మన రాష్ట్రంలో కూడా వెంటనే అమలు పరచి ఏనుగుల శాశ్వత స్థావరాల కొరకు మూడు రాష్ట్రాల మధ్య ఎలిఫెంట్ క్యారిడార్ నిర్మాణం కొరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చించి వాటికి నిధులను కేటాయించి వాటి శాశ్వత చర్యలు కొరకు వీటిపై నిర్దిష్టమైన వార్షిక ప్రణాళికను రూపొందించేందుకు రైతులతో పాటు ప్రజాప్రతినిధులతో చర్చలు జరిపి. ప్రభుత్వ ఆమోదంతో రైతులను సహకార భాగస్వాములను చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం నాయకులు సురేంద్రనాథ్,జానకిరామ్ తదితరులు ఉన్నారు.

సమన్వయంతో ప్రజా ప్రతినిధులు,అధికారులు

కలిసి పని చేద్దాం:ఎమ్మెల్యే నల్లారి



విశాలాంధ్ర- పీలేరు : ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసి సమన్వయంతో పని చేసి అభివృద్ధిని సాదిద్దామని పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక మార్కెట్ కమిటీ కార్యాల యు సమావేశ భవనంలో మండల స్థాయి అధికారులతో పాటు సచివాలయ ఉద్యోగులు, వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తెదేపా సీనియర్ నాయకులు కంభం నిరంజన్రెడ్డి, మల్లికార్జునరెడ్డి, కృష్ణారెడ్డి, వల్లిగట్ల వెంకట్రమణ, కోసూరి చంద్రమౌళి తదితరులతో కలిసి హాజరైన ఎమ్మెల్యే మాట్లాడారు అన్ని రంగాల్లో మండలాన్ని అభివృద్ధి చేద్దామన్నారు ఇందు కోసం అధికారులు సూచనలు, సలహాలు ఇవ్వాలని కోరారు గత ప్రభుత్వంలో మాదిరి ఏక పక్ష నిర్ణయాలు ఏవీ వద్దన్నారు. ఏ పని చేసినా సమన్వయంతో అందరం కలిసి ముందుకెళ్లామని సూచించారు. సంక్షేమం, అభివృద్ధి తెదేపా లక్ష్యమన్నారు ప్రభుత్వం అందించే ప్రతి పథకం అర్హులైన నిరుపేదలకు చేరే విధంగా పనిచేయాలన్నారు. ఇప్పటికే దీపావళి నుంచి సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా ఉచిత సిలిండర్ పథకం ప్రారంభమైందన్నారు. వివిధ పనులపై నిత్యం ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు సకాలంలో పనులు చేసి పెట్టాలన్నారు అధికారులు ఏ పని చేసినా నిశితంగా పరిశీలించి అన్ని సక్రమంగా ఉంటేనే చేయాలన్నారు ఏ పేద వాడికి నష్టం జరగకూడదన్నారు. అనంతరం జరిగిన తెదేపా మండల స్థాయి సమావేశంలో మాజీ విండో అధ్యక్షుడు ద్వారకనాథరెడ్డి, శేషాద్రిరెడ్డి తదితరులతో కలిసి ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా కార్యదర్శి పులి నరేంద్రకుమార్ రెడ్డి, మాజీ సర్పంచి రాజేంద్రచారి, తెదేపా నాయకులు బొక్కసం రామకృష్ణ, పీవీ నారాయణ, ఆనంద్, మైనార్టీ నాయకులు సయ్యద్ బాషా, మురళి, సైదా, రామచంద్ర, కాలనీ రమేష్, రాజగోపాల్, డిష్ బ్రదర్స్, సుధాకర్రెడ్డి, చాను,

దివ్యాంగులకు పెట్రోల్ డీసెల్

రాయితీకి ధరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర – చిత్తూరు: జిల్లాలోని దివ్యాంగులు ఏదైనా సొంత వ్యాపారం చేస్తుండడం గాని గుర్తింపు కలిగిన ప్రైవేటు సంస్థలలో పని చేస్తూ సొంత మూడు చక్రాల మోటారు వాహనాలు గల శారీరక దివ్యాంగుల కు పెట్రోల్ డీసెల్ రాయితీ కోసం ఈ నెల 15వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని సహాయ సంచాలకులు,విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, అధికారి ఏ.వై శ్రీనివాసులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దరఖాస్తు తో పాటు సదరం మెడికల్ సర్టిఫికేట్, తెల్లరేషన్ కార్డ్, ఆధార్ కార్డ్, బ్యాంకు ఖాతా పుస్తకం మొదటి పేజీ, వ్యాపారం,సంస్థలలో పని చేస్తున్నట్లు ధృవీకరణ పత్రం, డ్రైవింగ్ లైసెన్స్ ,వాహన రిజిస్ట్రేషన్ పత్రాలతో ధరఖాస్తు చేసుకోవాలని, నిధుల లభ్యతను బట్టి ప్రాధాన్య క్రమంలో మంజూరు చేయబడునని సహాయ సంచాలకులు,విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 08572-296506 ఫోన్ నెంబరులో సంప్రదించాలని తెలిపారు.

విత్తన దుకాణాలను తనిఖీ చేసిన ఏవో

విశాలాంధ్ర –కోట: కోటలోని విత్తన దుకాణాలను మండల వ్యవసాయ శాఖ అధికారి నిరంజన్ కుమార్ సోమవారం తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విత్తనాలు కొనుగోలు చేసే రైతులు మొలకశాతం,విత్తన నాణ్యతను పరిశీలించి కొనుగోలు చేయాలని అలాగే ప్రతిరైతు వారు కొనుగోలు చేసే దుకాణాల నుండి తప్పనిసరిగా బిల్లులు పొందాలని సూచించారు. ప్రైవేటు దుకాణాలలో బి.పి.టి 5204 రకం 469క్వింటాళ్లు,కె.ఎన్. ఎమ్1638రకం 230క్వింటాళ్లు,ఆర్.ఎన్.ఆర్ 15048రకం 115క్వింటాళ్లు,ఎన్.ఎల్.ఆర్ 34449రకం 53క్వింటాళ్లు, ఎమ్.టి.యూ 1010రకం 36క్వింటాళ్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.సబ్సిడీలో పొందాలనుకునే రైతులు కె.ఎన్.ఎమ్1638రకం,ఆర్.ఎన్.ఆర్ 15048 రకాల వరివిత్తనాలు రైతు సేవా కేంద్రాల్లో కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు.రైతులు పాస్ పుస్తకం ఆధార్ కార్డు తీసుకెళ్లి బయోమెట్రిక్ విధానం ద్వారా పొందవచ్చు అని తెలియజేశారు.అనంతరం రికార్డులను పరిశీలించారు.

స్కిల్ సెన్సెస్ సర్వే ను విజయవంతం చేయండి :ఎంపీపీ

విశాలాంధ్ర– పెద్దపంజాణి: స్కిల్ డెవలప్మెంట్ గురించి సచివాలయ ఉద్యోగస్తులకు శిక్షణా కార్యక్రమాన్ని సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డప్ప ఎంపీడీవో బాలాజీ, పంచాయతీ విస్తరణ అధికారి శారదా దేవి, రిసోర్స్ పర్సన్స్ హరిబాబు పంచాయతీ కార్యదర్శి, డిజిటల్ అసిస్టెంట్ జయ చంద్ర, వెల్ఫేర్ అసిస్టెంట్ సోమశేఖర్ పాల్గొన్నారు. 15 సంవత్సరాల నుండి 59 సంవత్సరాలలోపు ఉన్న స్త్రీ పురుషుల నుండి నైపుణ్యాభివృద్ధికి సంబంధించి సమగ్ర వివరాలతో సర్వే కార్యక్రమం త్వరలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ వారి విద్య వృత్తి వివరాలను, ఏ అంశంలో వారికి నైపుణ్యత ఉన్నది ఆసక్తి ఉన్నది అనే వివరాలను సర్వేలో తెలియచేయాలని శిక్షణా నిర్వాహకులు తెలియజేశారు. నైపుణ్యభివృద్ధిని పెంపొందించడానికి ఈ సర్వే ఉపయోగపడుతుందని మండలంలో త్వరలో జరగబోయే ఆన్లైన్ ఆఫ్ సర్వేలో అందరూ సమగ్ర వివరాలను అందజేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు

చెరుకు పంటలో అధిక దిగుబడులు సాధించవచ్చు

- కొత్త పద్ధతులు పాటించాలి - శాస్త్రవేత్త భక్షీరామ్

విశాలాంధ్ర–కార్వేటినగరం : రైతులు చెరుకు పంటలో అధిక దిగుబడును సాధించాలంటే కొత్త పద్ధతులను పాటించాలని శాస్త్రవేత్త భక్షిరామ్ అన్నారు. సోమవారం అన్నూరు గ్రామంలో సాగర్ షుగర్ ఫ్యాక్టరీ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సైంటిస్ట్ మాట్లాడుతూ రెండున్నర అడుగుకు దూరంగా చెరుకును నాటాలన్నారు. క్రేన్ హెచ్ ఓ డి వరదరాజన్ మాట్లాడుతూ పంటల మార్పిడి విధానం కూడా అవలంబిస్తే చెరుకు రైతులకు దిగుబడి అధికంగా వస్తుందన్నారు. జిల్లా రైతు సంఘం అధ్యక్షులు నగలపాటి నాగేశ్వరరాజు రాజు మాట్లాడుతూ పంటలపై రైతులకు అవగాహన తప్పని సరిగా అవసరమని పేర్కొన్నారు. అధిక దిగుబడును రావాలంటే సంబంధిత అధికారుల దగ్గరకి వెళ్లి క్షేత్రస్థాయిలో చెరుకు పంట గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. క్రేన్ అధ్యక్షులు కృష్ణన్ మాట్లాడుతూ రైతులు వారి వారి అభిప్రాయాలు కూడా రైతులకు సూచించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏవోలు దామోదరం, భక్తవత్సలు, ఫీల్డ్ ఆఫీసర్లు కె శంకర్ మూర్తి, పి మురళి, రాంబాబు, రైతులు లోకనాథరెడ్డి, దొరైరాజు, బాబు రెడ్డి, ధనగిరి రెడ్డి పాల్గొన్నారు.

రైల్వే ప్రయాణికుల రక్షణ మా బాధ్యత

తిరుపతి రైల్వే డిఎస్పి ఎస్ ఆర్ హరిత చంద్ర

విశాలాంధ్ర–పుత్తూరు టౌన్: పుత్తూరు రైల్వే ప్రయాణికులు సురక్షిత ప్రయాణం తమ బాధ్యత అని అందుకు తగిన రైల్వే పోలీసులు ప్రతిష్ట భద్రత ఏర్పాట్లు చేస్తున్నట్లు తిరుపతి రైల్వే డిఎస్పి ఎస్ ఆర్ హరిత చంద్ర తెలిపారు సోమవారం సాయంత్రం ఆమె కొత్తూరు రైల్వే స్టేషన్ లోని ఆర్ పి ఎఫ్ పోలీస్ స్టేషన్లో తనిఖీలు చేశారు రికార్డులను పరిశీలించి తమ సిబ్బందికి ఏదైనా సూచనలు చేశారు ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర సరిహద్దులు శేషంలో మరింత నిగా పెంచినట్టు తెలిపారు అక్రమంగా రవాణాలతో పాటు రైల్వేలో చోరీలు నియంత్రణకు తగిన ఏర్పాట్లను ఎప్పటికప్పుడు సమీక్షిస్తుంటామని అని తెలిపారు అను నిత్యం రైల్వేలో తనిఖీలను నిర్వహిస్తూ ప్రయాణికులకు ప్రయాణికి సహకరిస్తున్నట్టు తెలిపారు రైల్వేలో ప్లాట్ఫారం పై ఎలాంటి ఇబ్బంది కలిగిన వెంటనే ఆర్పిఎఫ్ పోలీసులకు సమాచారం అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో రైల్వే సీఐ కె యతేంద్ర ఎస్సై రవికుమార్ రెడ్డి సిబ్బందులు తదితరులు పాల్గొన్నారు

ఎంపిని కలిసిన దేవరాజు మాదిగ

విశాలాంధ్ర – కుప్పం : చిత్తూరు జిల్లా ఎంపీ దగ్గుమల్ల ప్రసాదరావు ను కుప్పం నియోజకవర్గం కు విచ్చేసిన సందర్భంగా ఎం.ఎస్.పి నేత దేవరాజు మాదిగ మర్యాద పూర్వకంగా కలిశారు. వారితో పాటు తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు శివ, దళిత ఉద్యమ కారుడు బాలచంద్రబాబు కలిసి ఎంపీ దగ్గుమల్ల ప్రసాదరావు దుశ్శాలతో సన్మానం చేసారు. ప్రజలకు సంబంధించిన పలు రకాల సమస్యలను విన్నవించడంతో స్వయంగా చిత్తూరుకొచ్చి మీ సమస్యలు చెప్తే ప్రతి ఒక్కర్నాని దగ్గరుండి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నామని ఎం.ఎస్.పి నేత దేవరాజు మాదిగ, ఎం.ఎస్.పి నాయకులు,దళిత ఉద్యమకారులు, తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ నాయకులు తెలిపారు.

మతపరమైన ప్రదేశాలకు విద్యుత్ కేటగిరీలు మార్చడం తగదు

విశాలాంధ్ర–పీలేరు: మండలంలోని అన్ని మతపరమైన ప్రదేశాలు అయిన దేవాలయాలు మసీదులు,, మద్రాసాలు దర్గాలు,, చర్చిలు ప్రస్తుతం విద్యుత్ కేటగిరీలకు ఎక్కువగా విద్యుత్ చార్జీలు రావడం మరియు ప్రస్తుతం కేటగిరీలను తొలగించి కేటగిరి నాలుగు చేయడం తగదని పీలేరు సర్పంచ్ హబీబ్ భాషా తెలిపారు ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ కార్యాలయంలో వార్డు సభ్యులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి విద్యుత్ శాఖ అధికారులు మతపరమైన ప్రదేశాలలో కేటగిరీలను మార్చి చార్జీలు ఎక్కువగా వసూలు చేయడం తగదని ఇందుకు విద్యుత్ శాఖ అధికారులు స్పందించి పాత కేటగిరీలను ప్రవేశపెట్టాల ఏర్పాటు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో జైపాల్ రెడ్డి, వార్డుమెంబర్స్ అభిద్,,పర్మాష్ విక్టరీ వెంకటరమణ రెడ్డి, సాంబ శివ రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి రమణ ,పాల్గొన్నారు.

హెూం మంత్రిని కలిసిన ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

విశాలాంధ్ర –చిత్తూరు : రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత ను చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ సోమవారం మధ్యాహ్నం మర్యాదపూర్వకంగా కలిశారు. హెూం మంత్రి తిరుపతి నుండి అనంతపురం వెళ్తూ మార్గమధ్యలో చిత్తూరుకు విచ్చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పోలీసు అత్యధిక గృహం వద్ద హెూం మంత్రి ని కలిసి పుష్పగుచ్ఛాలు అందించారు. ఈ సందర్భంగా జిల్లాలో శాంతి భద్రతలు, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు, ఇతరత్రా అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు, పార్లమెంటు తెలుగు మహిళ అధ్యక్షురాలు కార్జాల అరుణ పాల్గొన్నారు.

సకాలంలో రేషన్ సరుకులు అందించాలి: తహసిల్దార్

విశాలాంధ్ర – బుచ్చినాయుడు కండ్రిగ : చౌక దుకాణాలు ద్వారా అందించే నిత్యవసర సరుకులు ఎం.డీ.యు ఆపరేటర్లు ఏడో గంటకి ప్రజలకు రేషన్ సరుకులు అందించాలని తాసిల్దార్ సుబ్రహ్మణ్యం హెచ్చరించారు. మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయం నందు సోమవారం చౌకదుకాణ డీలర్ల, ఎం.డి.యు ఆపరేటర్లు, గ్యాస్ ఏజెన్సీ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అందిస్తున్న రేషన్ సరుకులను ఒకటవ తారీఖున పంపిణీ మొదలు పెట్టాలన్నారు, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వం బియ్యం, చక్కెర, లతో పాటు జొన్నలు, రాగులు, కందిపప్పు సబ్సిడీ కింద అందించే సరుకులను కచ్చితంగా ప్రజలకు అందించే విధంగా డీలర్లు చొరవ చూపాలన్నారు, వీటిపై ఆయా రెవిన్యూ పంచాయితీల వీఆర్వోలు వాటిని పరిశీలించాలన్నారు రెవిన్యూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వారిపై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేయవలసి వస్తుందని సుతిమెత్తంగా మందలించారు. సూపర్ సిక్స్ లో భాగంగా పేద ప్రజలకు అందిస్తున్న ఉచిత గ్యాస్ పథకాన్ని అర్హులైన లబ్ధిదారులకు చేకూరే విధంగా గ్యాస్ ఏజెన్సీలు చొరవ చూపాలని వెల్లడించారు. అర్హత కలిగిన వారికి అందలేదంటే వారి వద్దకు వెళ్లి వారి భద్ర ఉన్న సమాచారం తీసుకొని వారికి అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ చంద్రబాబు నాయుడు, సీనియర్ అసిస్టెంట్, వీఆర్వోలు, తదితరులు పాల్గొన్నారు.

మాఫియాను కట్టడి చేసినందుకే

గంగాప్రసాద్ పై బురద చల్లుతున్నారు

టిడిపి నియోజకవర్గ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీపతి బాబు

విశాలాంధ్ర– సత్యవేడు: నియోజకవర్గంలో గత ఐదేళ్లుగా విచ్చలవిడిగా కొనసాగిన ఇసుక,గ్రావెల్,మట్టి దందాలపై పెత్తనం చలాయించిన మాఫియా ఆటలను కట్టడి చేసినందుకే పారిశ్రామికవేత్త టిడిపి నాయకుడు గంగాప్రసాద్ పై బురదజల్లేందుకు ప్రయత్నిస్తున్నారని నియోజకవర్గ టీడీపీ కోఆర్డినేటర్ శ్రీపతిబాబు తెలిపారు. ఇటీవల ఓ పత్రికలో సులూరుపేటకు చెందిన పారిశ్రామికవేత్త గంగాప్రసాద్ సత్యవేడు నియోజకవర్గంపై పెత్తనం చేలాయిస్తున్నట్టు ప్రచురితమైన వరుస కథనాలపై ఆయన స్పందించారు. ఈ సందర్భంగా సోమవారం స్థానిక టిడిపి మండల అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ రెడ్డి నివాస గృహంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి తప్పుడు కథనాలను ఖండిస్తూ శ్రీపతి బాబు మాట్లాడారు. పారిశ్రామికవేత్త గంగాప్రసాద్ 30 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నారన్నారు. ఏనాడు ఏ పదవులు ఆశించకుండా పార్టీకి నిస్వార్థంగా సేవలు చేస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. గత వైసిపి పాలనలో ఇసుక,గ్రావెల్,క్వారీలపై పెత్తనం చెలాయించిన మాఫియా కను సన్నల్లో కొనసాగిన ఓ మీడియా సంస్థ మాఫియా కళ్ళల్లో ఆనందం చూసేందుకు ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేయడం సబబు కాదన్నారు. ప్రస్తుతం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న సత్యవేడు నియోజకవర్గంలో గంగాప్రసాద్ సేవలు అవసరం ఉందన్నారు. పైగా అభివృద్ధి విషయాల్లోనూ, సహాయం చేయడంలోనూ ప్రమేయం ఉంది తప్ప ఎలాంటి అజమాయిషీ లేదని వివరించారు. గంగా ప్రసాద్ పై తప్పుడు రాతలు రాస్తే చూస్తూ ఊరుకోబోమని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమాజానికి బాధ్యతగా ఉండాల్సిన మీడియా వాస్తవాలు పరిశీలించకుండా ఎవరో ఏదో చెప్పారని గుడ్డిగా వార్తలను ప్రచురిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ రెడ్డి,మాజీ మండలాధ్యక్షులు పరమశివం,శ్రీనివాసులు యాదవ్, రామానుజులనాయుడు,గోపీనాథ్ రెడ్డి,తిరుమల్ రెడ్డి, ఎండి కుమార్,షణ్ముగం,మురళి(చికెన్ చిన్న), అమావాస్ రెడ్డి,నారాయణ, శశిమోహన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

వాహనాలను తనిఖీ చేసిన ఎస్ఐ

విశాలాంధ్ర– పెళ్లకూరు: మండలంలో ఎన్ హెచ్ 71 జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనా లను తనిఖీ చేయడం జరిగింది. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఎస్ఐ నాగరాజు తెలియజేశారు. ద్విచక్ర వాహనదారుల లైసెన్స్, ఇన్సూరెన్స్ తప్పనిసరిగా చేయించుకొని ద్విచక్ర వాహనంపై ఇద్దరు కంటే ఎక్కువ ఉండకూడదని ఎస్సై నాగరాజ్ తెలియజేయడం జరిగింది. ప్రాణాలను కాపాడుకునే ప్రయత్నం చేయాలని గృహాన్ని చేరేవరకు జాగ్రత్తగా వాహనం నడపడం చేయాలని రూల్స్ పాటించాలని ఎస్సై నాగరాజ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ముని చంద్ర, పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

మృత్యుంజయ స్వామి ఆలయంలో విశేష పూజలు

- భక్తి శ్రద్ధలతో కేదారి నోములు

విశాలాంధ్ర–చౌడేపల్లి: స్థానిక మృత్యుంజేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి సోమవారం విశేష పూజలు నిర్వహించారు మండల వ్యాప్తంగా భక్తులు తరలివచ్చి కేదారి నోము లను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు అభిషేక ప్రియుడు అయిన మృత్యుంజయశ్వర స్వామి ఆలయంలో ప్రధానార్చకుడు రాజశేఖర్ దీక్షితులు కుమారస్వామి మహేష్ ల ఆధ్వర్యంలో అభిషేకాలు అర్చనలు గావించారు కేదారి నోముల వ్రత మహత్యాన్ని భక్తులకు వివరించారు రాష్ట్రం నుంచి కాకుండా తమిళనాడు కర్ణాటక నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారి అర్చన అభిషేక పూజల్లో పాల్గొన్నారు వారికి పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు

మున్సిపల్ వాటర్ మోటార్లు చోరీ

విశాలాంధ్ర–నాయుడుపేట: నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలో స్వర్ణముఖి నది నందు, బీడీ కాలనీ సమీపాన ఐదు మోటార్లు చోరీకి గురైనాయి. మున్సిపల్ కమిషనర్ సోమవారం నాయుడుపేట అర్బన్ సీఐ బాబికు చోరీకి సంబంధించి ఫిర్యాదు చేశారు. చోరీకి గురైన మోటర్ల మోటార్లను 10లక్షల వ్యయంతో ఏర్పాటు చేశామని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. నాయుడుపేట పోలీసులు కేసును వచ్చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

శివయ్య సేవలో మాజీమంత్రి రోజా

విశాలాంధ్ర–శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తిలో వెలసిన వాయులింగేశ్వ రస్వామిని సోమవారం మాజీ మంత్రి ఆర్ కే రోజా కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకున్నారు. ధర్మకర్తల మండలి మాజీ అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఈమెకు స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం దక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు శేష వస్త్రంతో సన్మానించి ఆశీర్వదించారు. అదేవిధంగా స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ వారి సురేష్ , ప్రసాద్, ఈశ్వర్ సాయి, ముని తదితరులు పాల్గొన్నారు.

విత్తనాల విక్రయ కేంద్రంలో తనిఖీలు

విశాలాంధ్ర –తిరుపతి రూరల్ : వ్యవసాయం చేసే రైతుల కోసం రామచంద్రాపురం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన శ్రీబాలమురుగన్ ట్రేడర్స్ ఎరువులు పురుగు మందులు, విత్తనాల విక్రయ కేంద్రాన్ని వ్యవసాయ అధికారిణి స్రవంతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. సోమవారం పురుగు మందుల,విత్తన విక్రయ కేంద్రంలో సేల్స్ అండ్ స్టాక్ రిజిస్టర్ లను, ఆమె పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. రబీ సీజన్ లో రైతులకు కావల్సిన విత్తనాలు,ఎరువులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆమె షాప్ యజమాని ఆదేశించారు. రైతులకు ఎమ్మార్పీ ధరలకు కాకుండా అధిక ధరలకు పురుగు మందులు మరియు విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు,ఎరువులను అందజే యాలన్నారు. విత్తనాలను అధిక ధరలకు అధిక ధరలకు విక్రయిస్తే వెంటనే వ్యవసాయ అధికారి దృష్టికి తీసుకురావాలన్నారు

ఉపాధి హామీ ఏపీఓగా మురుగేష్

విశాలాంధ్ర– పెద్దపంజాణి: పెద్దపంజాణి మండల ఉపాధి హామీ ఏపీవో మురుగేష్ బాధ్యతలు చేపట్టినట్లు తెలిపారు పెద్దపంజాణి మండలంలో గతంలో ఏపీఓగా విధులు నిర్వహిస్తున్న చిన్నరెడ్డమ్మ చౌడేపల్లి మండలానికి బదిలీ అయ్యారు. గంగవరం మండలం నుండి డి.మురుగేషన్ ఏపీవో పెద్ద పంజాణి మండలానికి బదిలీ అయ్యారు

సీనియర్ విలేఖరి సీనయ్యకు సంజీవయ్య పరామర్శ

విశాలాంధ్ర-సూళ్లూరు పేట: తిరుపతి జిల్లా సూళ్లూరు పేట నియోజకవర్గంలోని గోపాల్ రెడ్డి పాలెం నివాసి తడ మండల సీనియర్ రిపోర్టర్ పర్వత రెడ్డి శ్రీనివాసరెడ్డి అనారోగ్య కారణంగా అత్యవసర చికిత్స చెన్నైలో పొంది తన స్వగ్రామంలో సేద తీరుతున్న సీనారెడ్డిని వైఎస్ఆర్సిపి మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య సోమవారం సీనా రెడ్డి ఇంటికి వెళ్లి పరామర్శించడం జరిగింది. చెంగాలమ్మ ఆశీస్సులతో త్వరగా ఆరోగ్యం కుదుటపడాలని అమ్మ ఆశీస్సులు నిండుగా ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు. వీరితోపాటు జెట్టి వేణుయాదవ్, మిజూరు రామ కృష్ణారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ చిన్ని సత్యనారాయణ, అయిత శ్రీధర్, అలవల సురేష్, తడ సర్పంచ్ ఆర్ముగం, వాకాటి బాబు రెడ్డి తదితరులు ఉన్నారు.

గత ప్రభుత్వం పెట్టిన అకమ్ర కేసుకు

కోర్టుకు హాజరైన ఎమ్మెల్యే నాని

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: గత ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసుకు సంబంధించి చంద్ర గిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సోమవారం తిరుపతి కోర్టుకి హాజరయ్యారు. వివరాలు ఇలా ఉన్నాయి.. గత వైసీపీ ప్రభుత్వ హయంలో జరిగిన నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేపట్టారు. ఆ సమయంలో పులివర్తి నాని పూతలపట్టు - నాయుడుపేట జాతీయ రహదారిలో తనపల్లి జంక్షన్ వద్ద నిరసన చేపట్టారు. అప్పటి పాలకుల ప్రోద్బలంతో అధికారులు నానితో సహా 24 మందిపై కేసు నమోదు చేసారు. సదరు రాస్తోరోకో కేసు విషయంపై తిరుపతి కోర్టులో జడ్జి ముందు ఎమ్మెల్యే పులివర్తి నాని హాజరయ్యారు. నాని తరపున న్యాయవాది వాదనలు వినిపించారు. కోర్టులో ఇరుపక్షాల వాదనలు విన్న జడ్జి కేసును వాయిదా వేసారు. గత ప్రభుత్వ హయాంలో భావవ్యక్తీకరణ స్వేచ్ఛ, నిరసన తెలిపే హక్కు లేకుండా పోయాయి అనటానికి ఈ కేసు ఒక ఉదాహరణగా చెప్పవచ్చునని ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. గత ప్రభుత్వం పలువురు టీడీపీ నాయకులు కార్యకర్తలు పైన ఎన్నో అక్రమ కేసులు బనాయించిందని దానివలన ప్రస్తుతం కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుందన్నారు. ఎమ్మెల్యేతో పాటు అక్రమ కేసులో ఉన్నవారందరూ కోర్టుకు హాజరయ్యారు.

శ్రీవారి దర్శనాల్లో సామాన్య భక్తులకు పెద్దపీట

రెండు రోజుల్లో 1,72,565 మందికి శ్రీవారి దర్శనం

విశాలాంధ్ర-తిరుమల కల్చరల్: శ్రీవారి దర్శనాల్లో సామాన్య భక్తులకు వారాంతాల్లో టీటీడీ పెద్ద పీట వేస్తోంది. శని, ఆదివారాల్లో అత్యధిక మంది భక్తులు శ్రీవారిని దర్శించుకునేలా టీటీడీ చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలో గత శని, ఆదివారాల్లో 1,72,565 మందికి టీటీడీ శ్రీవారి దర్శనం కల్పించింది. శనివారం 88,076 మంది, ఆదివారం 84,489 మంది భక్తులు స్వామివారిని దర్శించుకునేలా ప్రత్యేక చర్యలు చేపట్టింది. నారాయణగిరి షెడ్ల వద్ద ఇటీవలే ఏర్పాటు చేసిన సర్వీస్ లైన్ తో భక్తులు క్యూలైన్‌లో వేచి ఉండే సమయం తగ్గింది. డిప్యూటీ ఈవోలు హరీంద్రనాథ్, లోకనాథం, రాజేంద్ర లు వైకుంఠం క్యూ కాంప్లెక్స్, ఔటర్ క్యూలైన్లు, నారాయణగిరి షెడ్ల ను నిరంతరం పర్యవేక్షిస్తూ టీటీడీ సిబ్బంది, శ్రీవారి సేవకుల సహకారంతో భక్తులకు క్యూలైన్లలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టారు. క్యూలైన్లలోని భక్తులకు అల్పాహారం, పాలు, తాగు నీటిని 24 గంటలు పంపిణీ చేశారు. భక్తులు సౌకర్యవంతంగా స్వామివారిని దర్శించుకునేందుకు అన్నీ ఏర్పాట్లు చేస్తున్నారు.

సోమలలో నైపుణ్య గణన కార్యక్రమం

విశాలాంధ్ర-సోమల: సోమల మండలం సోమల మండల ప్రజా పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు మాస్టర్ ట్రైనర్స్ ఆధ్వర్యంలో నైపుణ్య గణన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు, మహిళ పోలీసులు తదితరులు హాజరయ్యారు.

షార్‌లో ఘనంగా హిందీ సమరోహం వేడుకలు

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ శ్రీహరికోటలో సోమవారం హిందీ సమారోహం వేడుకలను బీపీ హాల్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్యఅతిథిగా షారు డైరెక్టర్ రాజరాజన్ పాల్గొన్నారు. డైరెక్టర్ చేతుల మీదగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా షార్ డైరెక్టర్ రాజరాజని మాట్లాడుతూ భారత అధికార భాష హిందీ 1949 సెప్టెంబర్ 14 నుంచి హిందీ భాష దినోత్సవాన్ని జరుపుకుంటూ ఉన్నారు. ఈ సంవత్సరానికి 75 సంవత్సరాలు పూర్తి చేసుకుని డైమండ్ జూబ్లీ ఇయర్‌గా ఈ వేడుకలను జరుపుకుంటున్నారు. విద్యార్థులకు ఉద్యోగస్తులకు పోటీలు నిర్వహించి ఇందులో గెలుపొందిన వారికి డైరెక్టర్ మీదగా బహుమతుల ప్రధాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజ్వల్ 2024 సంచికను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కంట్రోలర్ శ్రీనివాసరెడ్డి, అసోసియేట్ డైరెక్టర్ సయ్యద్ హమీద్, గ్రూప్ డైరెక్టర్ గోపికృష్ణ, డైరెక్టర్లు, షార్ ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపరిష్కార వేదికకు

పలువురు అధికారులు డుమ్మా

విశాలాంధ్ర-సత్యవేడు: ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగానే ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ వెంకటేశ్వర్ అధ్యక్షతన జిల్లా అధికారులు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. జిల్లాలోని నలుమూలల నుంచి ప్రజలు వారి సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి అర్జీ రూపంలో తీసుకెళ్తున్నారు. అదే సమయంలో ప్రతి మండలంలోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించడం జరుగుతుంది. 2024 జులై నుంచి ఈ కార్యక్రమం ప్రారంభమైంది. మండల స్థాయిలో జరుగుతున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాల్సి ఉంది. ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒక గంట వరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కొనసాగుతోంది. జిల్లా కేంద్రంలో వస్తున్న పలు సమస్యలకు సంబంధించి అప్పటికప్పుడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులకు తెలియజేసి పరిష్కరించాల్సిందిగా ఆదేశాలిస్తున్నారు. అయితే సత్యవేడు మండల పరిషత్తు కార్యాలయంలో ప్రతి సోమవారం జరుగుతున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి పలువురు అధికారులు డుమ్మా కొడుతున్నారు. ప్రధానంగా రెవెన్యూకు సంబంధించి తహసిల్దార్ సుబ్రహ్మణ్యం, ఎంపీడీవో చంద్రశేఖర్, పంచాయతీ రాజ్ శాఖ ఇబ్రహీం ఖాన్, ఎంఈఓ రవి, వెలుగు ఏపిఎం డాక్టర్ డాంగే యాదవ్, ఉపాధి ఏపీవో కృష్ణయ్య, ఐసిడిఎస్ అధికారిని దేవకుమారి, వ్యవసాయ ఏవో మురళి, పోలీస్ శాఖ తదితర అధికారులు హాజరవుతున్నారు.కానీ అటవీ శాఖ, ఇరిగేషన్, రోడ్లు భవనాల శాఖ, తెలుగు గంగ, ఆర్డబ్ల్యూఎస్, హౌసింగ్ తదితర శాఖ నుంచి అధికారులు ఎవరు కూడా హాజరు కావడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల వేదికకు పలు శాఖల అధికారులు డుమ్మా కొట్టడంపై విమర్శలు లేకపోలేదు. పైగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి సంబంధించి స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎప్పటికప్పుడు సమాచారం ఇస్తున్న కొన్ని శాఖల అధికారులు బేఖాతరు చేస్తూ అధికారులు గైర్హాజరు కావడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి మండల స్థాయిలో కొనసాగుతున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికకు అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరయ్యేటట్లు చొరవ చూపడంతో పాటు గైర్హాజరు అవుతున్న అధికారులపై తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.